రీక మెండేషన్లతో, లంచాలతో, మీా వుద్యోగాల్ని తన్నుకు పోతారు, పోతున్నారు. నిజం చెప్పాలంటే - నాకు ఈ వుద్యోగంతో ఏం పని లేదు.

ఆరోజు - నీ పరిస్థితి విన్న నాకు సాటి మనిషిగా సానుభూతి చూపించటం కన్నా - పట్టెడు మెతుకులు నీకు తినిపించాలన్న సత్సంకల్పంతో కమిటీ మెంబరయిన మా బావగారితో పోరాడి ఆర్డరు నీపేర వేయించాను. ఇది త్యాగం ఎంత మాత్రంకాదు. సాటి వాడిగా నా బాధ్యత.

వుంటాను!

ఇట్లు నీ

గ్రాడ్యుయేటు.

ఉత్తరం చదవటం ముగించిన - అన్నయ్య కళ్ళు ఆనందంతో చెమర్చాయి.

ఇది...వుదయం...శుభోదయం... అంటూ ఎక్కడో సన్నని గొంతు రాగాలాపన చేస్తోంటే - అన్నయ్య డెందం లయగా తాళం వేస్తోంది.

★


ఎల్లప్పుడూ...

ఎమరాల్డ్ బనియన్లనే ఉపయోగించండి.




26, Stanes Rd., 4th St.,
TIRUPUR - 638602

Regd. No. 300188


# ఏది రాధ?

★

రచన : "శ్రీమతి స్వరాజ్యలక్ష్మి"

(గతసంచిక తరువాయి)

"అంటే హైదరాబాద్ కేగా ?!"

"అవును !,?" అయోమయంగా అందావిడ.

"అయితే సమస్య తీరినట్లే" అన్నాడు ప్రకాశంగారు తేలిగ్గా ఊపిరి పీలుస్తూ.

"అసలేమయ్యిందండీ ?"

ఏమీ అర్థంగాక అడిగింది పార్వతమ్మ.

"మన మాధవి అల్లరితనం ఎవరికి తెలియనిది? సిటీలోనేగా హారిస్ హాస్పిటల్, అలాగే వెళ్ళి ఉంటూంది అక్కడికి కూడా. పాపం అతణ్ణి ఆటలు పట్టించింది" నవ్వారు ప్రకాశంగారు.

"ఏం చేస్తారిప్పుడు మరి?"

కంగారు వదిలిపెట్టి అడిగిందామె.

"ఏముందీ ఉత్తరం వ్రాస్తాను, అన్ని వివరాలు తెలుపుతూ. అయితే మనమ్మాయి కాబోయే అల్లుడిని సస్పెన్స్‌లో పెట్టిందన్నమాట"

ఆ దంపతులిద్దరూ హాయిగా నవ్వుకున్నారు.

♦ ♦ ♦

శోభనంరాత్రి-

"రాధా!..." మత్తుగా, ప్రేమగా పిలిచాడతను

"నా పేరు మాధవి" ఆనాటి సంఘటన గుర్తుకు వచ్చి సిగ్గుతో తలవంచుకుంటూ అంది మాధవి.

"ఉహూఁ...నా హృదయాన్ని దోచింది మాధవి కాదు, రాధే... రాధగానే నా మదిలో చెరగని బొమ్మగా నిలచిపోయావు, నీలో మరే మాధవినీ చూడలేను. నీ కిష్టంలేదా చెప్పు రాధీ..."

దరిచేర దీసుకుంటున్న భర్త అనురాగానికి మురిసిపోతూ, "మీ నోటితో ఏ పేరు పిలిచినా నా కిష్టమే" అంది అరమోడ్పు కన్నులతో.

(సంపూర్ణం)